




## జయదేవ్ కార్టూన్లు






సాదా సీదాగా రజతోత్సవ సంవత్సరం దాటిపోదాం అనుకున్నా, ఓ ఆత్మీయ మిత్రుడి పట్టుదల కారణంగా రజతోత్సవ సంచికకు శ్రీకారం చుట్టక తప్పలేదు. ఒకసారి అంకురార్పణ జరిగిన తర్వాత ఆలోచనల పరిధి పెరిగి ఆ ప్రయత్నం వటుడింతై అన్న చందాన విస్తృతమైపోతోంది.

కేవలం కొన్ని ప్రముఖ రచనలను గుదిగుచ్చి తయారు చేయడం ఇలాంటి సందర్భాలలో పరిపాటి. అలా కాకుండా పాతికేళ్ల 'రచన' ప్రస్థానాన్ని సవివరంగా అవలోకనం చేయాలన్నది మా అభిలాష!

✪ ✪ ✪

ఈ పాతికేళ్లలో 'రచన'ను సుసంపన్నం చేసిన వారెందరెందరో ...... వారందర్నీ సూచనామాత్రంగానైనా పేరు పేరునా తలచుకోవడం మా విధి, విద్యుక్తధర్మం!

ఈ సంపుటిలో గత పాతికేళ్లలో అందించిన శీర్షికల నమూనాలు; కొన్ని విలక్షణ రచనలు; కథలు; కార్టూన్లు; రంగుల బొమ్మలు; మరింకెన్నెన్నో విశేషాలు దర్శనమిస్తాయి. ఏతావాతా 294 సంచిక (1,224 రంగుల పేజీలతో కలిపి మొత్తం 30,440 పేజీలు)లలో ప్రచురింపబడిన రచనా సంపదను కేవలం 1200 వందల పేజీలలో చూపించ బూనడం అసాధ్యమే అయినా కొంతలో కొంతయినా సాధ్యమనిపించేలా చేయగలమనుకుంటున్నాము.

'రచన' ఎందరో నూతన రచయితలతో సహా రచయితలుగా రూపాంతరం చెందిన పాఠకులకు వేదిక అయింది. వారందరూ ఈనాటికీ సాహితీ సేవను కొనసాగిస్తున్నారు. అలాంటి వారి కథలూ తప్పక ఉంటాయి. ప్రత్యేక కారణాల నేపథ్యంలో ఎంపిక చేయబడిన కొందరు ప్రముఖుల కథలు కూడా ఉంటాయి.

ప్రారంభం నుంచీ 'రచన'తో మమేకమై విడదీయరాని అనుబంధమేర్పరచుకున్న ఇద్దరు ప్రముఖ రచయితల విపులమైన విశ్లేషణాత్మక వ్యాసాలు రెండు 'రచన' పాతికేళ్ల ప్రస్థానాన్ని సవివరంగా పరిచయం చేస్తాయి.

అలనాటి సాహితీ దిగ్గజాల సమూహ ఛాయాచిత్రాలు రెండు అదనపు ఆకర్షణ!

శ్రీపాద లాంటి సుప్రసిద్ధులైన కొందరు ప్రముఖ రచయితల అపురూప ఉత్తరాలు మరీ ప్రత్యేకం!

పద్దెనిమిదేళ్ల తర్వాత ఓ ప్రముఖ రచయిత రాసిన సరికొత్త కథ మరో విశేష ఆకర్షణ అయే అవకాశం మెండుగా ఉంది,

ఎవరూ ఊహించలేని ఒక 'విశేష విభాగం' కూడా ఈ సంపుటిలో చోటుచేసుకోగలదనుకుంటున్నాము.

✪ ✪ ✪

స్కూలు పిల్లలు పరీక్షలకు ముందు పాఠాలన్నీ రివిజన్ చేసిన విధంగా పాతికేళ్ల 'రచన' సంచికలన్నింటినీ తీరుబడిగా, జాగ్రత్తగా తిరగేయడం జరిగింది. 2003కి ముందు (స్వంత కంప్యూటర్ లేని కారణంగా) సంచికల నుంచి రజతోత్సవ సంచికకు ఎంపిక చేసిన రచనలను టైప్‌సెట్టింగ్ చేయించే కార్యక్రమం నడుస్తోంది. అలాగే వాటికి సంబంధించిన చిత్రాలను స్కాన్ చేయడం కూడా జరుగుతోంది. సంపుటి తయారీలో జాప్యానికి ఈ పనులు ముఖ్య కారణం.

✪ ✪ ✪

**పునర్నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి సంపుటి తయారీలో 32% పని పూర్తయింది.**

**ప్రతీ నెలా ఈ శాతం వివరం ప్రకటించగలము.**

**ఏవిధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని**
**తయారించి రచనాభిమానులకు అందజేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతోందని మనవి!**

**పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మా వంతు!**

**ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!**

సంపుటి : 17
సంచిక : 1
ఏప్రిల్:2017

# రచన ఇంటింటిపత్రిక

299

పేజీలు : 100
వెల :
₹ 30/-

ముఖచిత్రం :: అష్టవిధ నాయికలు - 4. విప్రలబ్ధ :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/ P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ–మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

**సంపాదకీయం** 5

కథ-కమామీషు

ప్రత్యేక రచనలు : 65 ; 88
శ్రీ సెట్టి లక్ష్మీనరసింహము : డా॥ ఎన్. గోపి

## 'చిరస్మరణీయం'

పేజీలు : 93 – 98
✪ విప్రలబ్ధ : దేవులపల్లి కృష్ణశాస్త్రి : పఠాభి

## సీరియల్ రచనలు

గగనానికి ఇలకూ బహుదూరం
– వసుంధర 11
జస్టిస్ ఫర్ సేల్ *(అమ్మకానికి న్యాయం)*
– బీనాదేవి 75

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ – 299 – నిర్వహణ : సుధామ 8
కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 7
ఫేమిలీ ఆల్బమ్
– మల్లాది వెంకట కృష్ణమూర్తి 32
సాహితీ వైద్యం – వసుంధర 29
ఉత్తరరచన 90

## కథలు

*కథాపీఠం కథ ...*
తెల్ల గులాబి – మేడపాటి శ్రీనివాసరెడ్డి 26
మా ఇంటి వంట
– నమ్మి కనక నాగేశ్వరరావు 37
*ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...*
ఓనమాలు – ద్విభాష్యం రాజేశ్వరరావు 41
జీన్స్ – జొన్నలగడ్డ మార్కండేయులు 46
హిట్.... హిట్... హుర్రే
– ఇంద్రగంటి నరసింహమూర్తి 50
*సరికొత్త రచయిత కథావాహిని : మంగమ్మత్త కథలు*
సెల్ఫీ విత్ కొత్తావకాయ్!
– దీపక్ కుమార్ రెబ్బాప్రగడ 50
*'జ్యోతి' బహుమతి కథాపురస్కారం పొందిన కథ :*
లోగుట్టు – వి. ఛాయాదేవి 84

## కార్టూన్లు

జయదేవ్ 2 : 64

**వచ్చే సంచికలో కథకులు**

**పి.యస్. నారాయణ : పాలెపు బుచ్చిరాజు తదితరులు**

ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా




రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!


**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

*సంపాదకుడు*
**వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


## సంపాదకీయం

**ఇండియా పోస్టు వారి లీలలు :** పదిహేనేళ్ల క్రితం కాబోలు పోస్టలు వారు పెట్టిన నిబంధనతో పత్రిక పెట్టే కవరు మీద ఎడమ వేపు ఆర్.ఎన్.ఐ. నెం., పోస్టల్ లైసెన్స్ నెం., పోస్టు చేయబడే తేదీ వంటి వివరాలను ముద్రిస్తూ వస్తున్నాము. మార్చి సంచిక పోస్టు చెయ్యడానికి వెళ్లినప్పుడు 'కవరు మీద చిరునామా తప్ప మరే వివరమూ ముద్రించకూడ'దన్న తాజా నిబంధన ముందుకు తెచ్చేరు. 'మాకు ఇచ్చిన లైసెన్స్ ఉత్తరంలో ఆ నిబంధన లేదుగదా' అని చూపిస్తే జి.పి.ఒ. వారు మరో పత్రికకు ఇటీవల ఇచ్చిన లైసెన్స్ పొడిగింపు ఉత్తరంలో ఉందని చూపించి, 'మీరూ ఖచ్చితంగా పాటించాలి' అన్నారు. 'మరి మాకు లైసెన్స్ ఇచ్చిన ఎస్.ఎస్.పి.ఒ. వారి ఉత్తరంలో లేదు గదా' అంటే, 'అదంతా మాకు తెలీదు' అంటూ, 'ఇక మీదట మీ దగ్గిర ప్రస్తుతం ఉన్న కవర్లు అయిపోయేదాకా ఆ వివరాల మీద అడ్రస్ లేబిల్స్ అంటించండి' అని తరణోపాయం సూచించేరు. 'అమ్మయ్య! మరో నెల గట్టెక్కాం' అనుకోవడం జరిగింది. వారి సూచన మేరకు ఈ నెల నుంచీ చందాదారుల చిరునామా కవరు మీద ఎడమవైపు మధ్య భాగంలో అంటించడం జరుగుతోంది. గమనించగలరు.

గత రెండు మూడు నెలలుగా రు.0-25 పోస్టలు స్టాంపులు కాగడా పెట్టి వెతికినా దొరకడం లేదు. ఎప్పుడు వస్తాయో కూడా తెలీదుట. మామూలుగా 10,000 స్టాంపులు ఒకేసారి కొనడం అలవాటు. ఆ కారణంగా గత రెండు నెలలుగా పబ్బం గడిచింది. ఈ నెల రు.0-50 + రు.0-25 స్టాంపులు అంటించడంతో గట్టెక్కడం జరిగింది. రెండు రకాల స్టాంపులు అంటించాల్సి రావడంతో రెట్టింపు పని చేయాల్సి వచ్చింది. వచ్చే నెల సంగతి....?!?

**సెంటిమెంట్ ఓ ఊసరవెల్లి :**
మనుషుల్లో ఎన్ని రకాల వాళ్లున్నారో సెంటిమెంట్స్ కూడా అన్ని రకాలు ఉన్నాయి. నగదు చెలామణీ లేని కాలంలో *'వస్తు మార్పిడి'* అన్నది సెంటిమెంట్. ఆ విధమైన సెంటిమెంట్ ఈనాటి ఆధునిక కాలంలో కూడా చలామణీలో ఉంది – ముఖ్యంగా పత్రికా వ్యవస్థలో. దానికి అనుకూలం కాకపోవడం మా సెంటిమెంట్. ఇది సెంటిమెంట్ కాదు మరోటి అనడం మరో సెంటిమెంట్.

ఏ విధమైన మినహాయింపూ లేకుండా రాజకీయ నాయకుల్లో ఈ సెంటిమెంట్ మరీ ఎక్కువ. ఓ నాయకుడు పాతికేళ్ల రాజకీయ జీవితం గడిచిన మీదట, పాదయాత్ర చేసిం తర్వాత, అధికారంలో కొచ్చాడు. ఆ సమయంలో ప్రతిపక్ష నాయకుడు పాదయాత్ర చేసి పదేళ్ల తర్వాత అధికారంలో కొచ్చాడు. అప్పట్నించీ పాదయాత్ర అన్నది సెంటిమెంట్‌గా మారింది. భావజాలం ఏదైనా ప్రతీ నాయకుడూ పాదయాత్ర సెంటిమెంట్‌కి బానిసలైపోవడం మనం చూస్తునే ఉన్నాం కదా! ఇది సెంటిమెంట్ కాదు... ప్రజానాడి తెలుసుకుకోవడం అన్న ముసుగు తొడుక్కుంటారు. అంతే!

ప్రపంచంలో ఏ మినహాయింపూ లేకుండా వాళ్ల నాయకుల జన్మ దినాలూ, వర్ధంతులూ మహోట్టహాసంగా జరుపుకుంటూంటారు. అవీ సెంటిమెంట్స్ కావుట... ఆయా నాయకుల పట్ల గౌరవాభిమానాలుట. భావజాలం ఏదైనా మనవాళ్లు కొందరు ప్రముఖులకి షష్టిపూర్తి, సప్తతి ఉత్సవాలు జరుపుతూ ఉంటారు. అది సెంటిమెంట్ కాదు. ఆయా పెద్దలపట్ల గౌరవం చూపడం. పది పన్నెండేళ్ల క్రితం ఓసారి ఓ కథకుడు ఓ డజను వ్యాసాలు చంకలో పెట్టుకుని వచ్చి, తనకి 50 ఏళ్లు నిండుతున్న సందర్భంగా డజనుమంది సాహితీవేత్తలతో వ్యాసాలు రాయించాననీ అందులో ఒకటి వేయమనీ చాలా ఇబ్బంది పెట్టాడు. మీరు మీ పత్రికలో నా కథ వేశారు కూడానూ అని తన కోరికకు గడకర్ర పాతాడు. మొండివాడు రాజుకన్నా బలవంతుడు కదా!

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

ఆ సెంటిమెంటల్ కోరికను 'రచన' త్రోసిపుచ్చింది, అలాంటి రాయించుకొచ్చినవి వేయడం మా పాలసీ కాదన్న సెంటిమెంట్‌తో. రైల్వే పోర్టర్లూ, ఆటో డ్రైవర్లూ, ప్రయివేటు స్కూళ్లూ, ప్రయివేటు బస్సులూ నిర్దేశించిన రేట్లు తీసుకోకపోవడం అన్నది మరో అతి సామాన్యమైన సెంటిమెంట్!

ఆకలితో ఉన్నవాడికి రూపాయి ఇవ్వడం కన్న హుండీలో లక్షలు వేయడం మిన్న అన్న సెంటిమెంట్‌కి దాసోహం అయిన వాళ్లని మనం రోజూ చూస్తూనే ఉంటాం.

1960లలో మా ఇంటికి క్యూబా నుంచి ఓ టాబ్లాయిడ్ పత్రిక వస్తుండేది. అందులో 'చే గువేరా' ప్రసంగాలూ, వ్యాసాలూ ప్రచురింపబడేవి. అప్పటి మా మిత్రబృందంలోని ఓ కమిటెడ్ రచయిత తరచూ మా ఇంటికి వచ్చి అవి తీసుకెళ్తుండేవాడు. అతని ఆశాభావ ఉత్తరం 'రచన' ప్రారంభ సంచికలో వచ్చింది. చాలా మంచి కథకుడు. అయినా, 'రచనకు రాస్తే ఏం వస్తుంది? ఇండియా టుడేకి రాస్తే రెండువేలొస్తాయి' అనేవాడని చంద్ర తరచూ చెప్తుంటాడు. ఇప్పుడా కమిటెడ్ రచయిత సంవత్సరంలో ఆరు నెలలు అమెరికాలోనే ఉంటుంటాడు. అదతని సెంటిమెంట్! ఇలా సంవత్సరంలో ఆరు నెలలు అమెరికాలోనే ఉంటున్న కమిటెడ్ రచయితలు చాలామందే ఉన్నారు. అందుక్కారణాలను అందంగా ఆవిష్కరించడంలో వారు కాకలు తీరిపోయారు కూడానూ!

రచయితలు కలంపేర్లు పెట్టుకోవడం అన్నది సెంటిమెంట్‌కు మరో మంచి ఉదాహరణ!

సంఖ్యా శాస్త్రంలో ప్రతి ఒక్క సంఖ్యకీ ఓ ప్రత్యేకత ఉందని పెద్దలు చెప్తుంటారు. 0 నుంచి 9 వరకూ అన్నీ అందరికీ 'మంచివి'గా ఉండవు. కొందరికి 7 అదృష్ట సంఖ్య... మరికొందరికి అది దురదృష్ట సంఖ్య. అలాగే ప్రతి సంఖ్యా అదృష్ట దురదృష్టాలతో ముడిపడి ఉంటుంది. ఎవరి సెంటిమెంట్ ప్రకారం వాళ్లు తమ తమ నిర్ణయాలు స్వేచ్ఛగా తీసుకుంటూ ఉంటారు. కొన్ని పత్రికలు సంవత్సరం అయిందనీ, రెండేళ్లయిందనీ, 50వ సంచికీ, 75వ సంచికనీ, 100వ సంచికనీ ప్రత్యేక సంచికలు ప్రచురిస్తుంటాయి సెంటిమెంటల్‌గా. కానీ అసలు విషయం ప్రకటనల ద్వారా దండుకోవడం అన్నది సెంటిమెంట్ మాటున దాక్కుంటుంది. అదోరకమైన 'యాంటీ' సెంటిమెంట్ అనుకోవాలి మనం.

ఒకరి మంచి మరొకరికి చెడు... ఒకరి చెడు మరొకరికి మంచి. భావ వైశాల్యంతో దీన్ని అర్థం చేసుకుంటే సెంటిమెంట్ అన్న మాటకు అర్థమే మారిపోతుంది.

ఈ మాటలు రాస్తున్న సమయంలో ఓ విషయం గుర్తొస్తున్నది. వెయ్యి రూపాయలకి ఓ మనియార్డరు వస్తే, 'చందాకా, రజతోత్సవ సంచికకా... దేనికైనా ఆ మొత్తం సరిరాదు కాబట్టి వివరం చెప్ప'మంటే, 'ఐ యామ్ ఎగనెస్ట్ సెంటిమెంట్ ఆఫ్ 116 అండ్ సో ఐ సెంట్ ఓన్లీ రు. 1000/-. ఇఫ్ యు ఆర్ సీరియస్ ఎబౌట్ ఇట్ ఐ విల్ సెండ్ 20 రూపీస్' అని జవాబిచ్చేరు. మా దృష్టిలో 116కీ, 1000కీ కూడా సెంటిమెంటల్ ఎటాచ్‌మెంట్ ఉంది. ఆ మాటకొస్తే ప్రతీ సంఖ్యకీ సెంటిమెంటల్ ఎటాచ్‌మెంట్ ఉంటుంది.

ఎవరు ఏమన్నా, ఏ విధమైన సంజాయిషీ ఇచ్చినా మన జీవన స్రవంతిలో సెంటిమెంట్‌ను వెలివేయడం అన్నది సాధ్యం కాని పని.

హెయిర్ కటింగ్ సెలూన్‌లో నిర్ణయింపబడిన రేటు సెంటిమెంట్ ప్రకారం నప్పదు కాబట్టి తగ్గించి యిస్తానంటే... కుదురుతుందా?

రజతోత్సవ సంచిక ప్రచురణలో భాగస్వాములు కాదలచిన వారు పంపవలసిన సొమ్ము వివరాలను విస్పష్టంగా ప్రచురించడం జరిగింది. ఇప్పుడా ప్రకటనలో ఇచ్చింది 'సీరియస్‌గా ఇచ్చిందే'నని సంజాయిషీ ఎందుకు ఇచ్చుకోవాలన్నది మా మీమాంస. అదీగాక 25 ఏళ్ల సంపుటి అన్నదే ఓ సెంటిమెంట్! అలాంటి సెంటిమెంట్ పుస్తకం కావాలనుకున్న వారికి సెంటిమెంట్ ఉందనుకోవాలా?... లేదనుకోవాలా?

అందుకే ఆ చందాదారుని సెంటిమెంట్‌ని గౌరవిస్తూ వారు పంపిన రు. 1000/- త్రిప్పి పంపడమైంది. ఆ విధంగా 25 ఏళ్ల సెంటిమెంటల్ సంపుటి బారిన వారు పడకుండా చూడగలిగినందుకు ఆనందిస్తున్నాము.

**90 ఏళ్ల నాటి 'ఉగాది కానుకలు' కథా చిత్రాలు :**

సరిగ్గా పాతికేళ్ల క్రితం 'రచన'లో ప్రచురింపబడినప్పుడు దానికి చిత్రకారుడు గోపీ రెండు చిత్రరచనలు చేశారు. ఈ సంచికలో పునఃప్రచురిస్తున్నప్పుడు ఆ బొమ్మలతో పాటుగా 1927లో శ్రీ మానికొండ రామారావుగారు వ్రాసిన చిత్రాలను కూడా ప్రచురిస్తున్నాము. ఒకసారి 74, 75 పేజీలలోని చిత్రాలను గమనించండి... రెంటిలోని పోలికలూ సరిపోల్చి చూడండి. 1927లో వ్రాసిన చిత్రానికీ, 1992లో వేసిన చిత్రానికీ చాలా దగ్గిర పోలికలున్నాయి.

రచయిత ఆ సన్నివేశాన్ని వర్ణించిన తీరు ఆ ఇద్దరు చిత్రకారులనూ ఒకే రీతిన ప్రభావితం చేయడం అన్నది అబ్బుర పరిచే విషయం... అదీ ఆ రెండు చిత్రాలకూ మధ్య 65 ఏళ్ల దూరం ఉన్నా ఇద్దరు చిత్రకారుల స్పందనా దాదాపు ఒకేలా ఉండడం అన్నది అసామాన్యం అనుకుంటున్నాము.

ఆనాడు ఆ కథ ప్రచురిస్తున్న సంచికకు ముఖచిత్రంగా ఉగాది దేవత పిల్లలకు కంప్యూటర్ ఇస్తున్నట్లుగా వేస్తే బాగుంటుందన్న చిన్న సూచన చేస్తే, గోపీగారు కథలోని మగ ఉగాది దేవతకి స్త్రీ రూపమిచ్చి చక్కగా చిత్రించేరు.

ఆ బొమ్మ(చూ॥ పేజీ : 99)తో పాటుగా 'ఉగాది కానుకలు' ప్రచురణకర్తల ప్రకటన కూడా ఈ సంచిక(చూ॥ పేజీ : 83)లో ఇవ్వడం జరిగింది.

299

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితాసంపుటి)

రేఖాచిత్రం

## కంప్యూటరూ-కవిత్వమూ



కీ బోర్డుల కంకితమైన వేళ్ళు సైతం
కదిలించే కవిత్వాన్ని సృష్టిస్తాయి,
కంప్యూటర్ కందకాల్లో కూరుకుపోయిన
మనసులు సైతం
భావుకతా భానూదయం వైపు తలెత్తి చూస్తాయి,
ప్రోగ్రాముల ప్రహరీ గోడల్లో బందీలైన
ఆలోచనలు సైతం
ప్రకృతి కాంత అందాలకి ప్రతిస్పందిస్తాయి,
ప్రాజెక్టుల పాకుడురాళ్ళ మీద పడిలేచే లక్ష్యాలు
సైతం
సాహితీసేద్యం కోసం తహతహలాడుతాయి
ఎప్పుడంటే –
హృదయానికీ మెదడుకీ మధ్యనున్న
సన్నని గీతని గుర్తించినప్పుడు,
బ్రతకడానికీ, బతికెయ్యడానికీ మధ్యనున్న
పలుచని తెరని గమనించినప్పుడు..!

*(మార్చి 2002)*

# సరికొత్త కథకుడు చెప్తున్న




ఆవకాయ్ ఆర్థిక సంవత్సరం మొదటిలోనే అప్పు చేయించగలది అని తెలిసి రామబాణం లాంటి తన బడ్జెట్‌లో ఎప్పుడూ అగ్రతాంబూలం ఆవకాయకే ఇస్తాడు శ్రీరాం. తను గీసిన గీతని ఏనాడూ దాటని తన భార్య గీత కూడా అంతే!

అసలు పదహారేళ్ళ వారి పడుచు పెళ్ళిపుస్తకానికి ముందుమాటే ఆవకాయ్.

వాళ్ళ పిల్లల గురించి చెప్పమంటే పధ్నలుగేళ్ళ పెద్దాడు తీయగా, కారంగా ఉండే బెల్లపావకాయ అనీ, చిన్నాడు ఘాటుగా ఉండే వెల్లుల్లి ఆవకాయ అనీ చెప్తారు ఇద్దరూ.

మార్కెట్లో ఎన్ని ప్రియమైన పచ్చళ్ళు దొరుకుతున్నా తన ఇంట్లో ఆవకాయే ఆరో ప్రాణం. ప్రతీసారిలాగే ఈసారి కూడా ఉగాది నుండి రోజులు లెక్కపెట్టుకుంటున్నాడు శ్రీరాం. ప్రతిరోజూ దేవుడి మందిరం దగ్గర క్యాలెండర్లో తేదీని చింపుతూ ఆత్రంగా ఎదురు చూస్తోంది గీత.

ఉగాది తర్వాత శ్రీరామనవమి వరకు వెయిట్ చేసి దశమి రోజు ఆవకాయ పెట్టి, ఏకాదశి రోజు రుచి చూడటం వారికి అలవాటు.

ఎప్పటిలాగే ఆవకాయ తయారీకి కావలసిన కారం, ఆవాలు, మెంతులు, నూనె లాంటివి ముందుగానే తెచ్చుకొని రెడీగా ఉన్నారు.

ఈసారి రామనవమి, శనివారం, ఆదివారం కలిసివచ్చే సరికి వేసవి సెలవులు ఎంజాయ్‌చేసే పిల్లల్లాగా ఆనందంగా ఉన్నారు ఇద్దరూ.

భద్రాచలం సీతారాముల కళ్యాణం టివిలో లైవ్ చూసి గీత చేసిన పులిహోర పాయసంతో భోంచేసి పడుకున్న శ్రీరాంకు రాత్రి పన్నెండైనా నిద్ర రావడంలేదు. ఎప్పుడెప్పుడు తెల్లారుతుందా, మామిడికాయలు తేవడానికి మార్కెట్

## సెల్ఫీ విత్ కొత్తావకాయ్!

పాతికేళ్ల క్రితం (మే, 1992) 'రచన'లో ప్రచురింపబడిన... ఈనాటికి 90 ఏళ్ల వయసున్న... కథ!

# ఉగాది కానుకలు

ఇప్పటికి దొమ్మిది మారులైనది; ఇది పదియవమారు; భారతీభాయి వీధి తలుపు తీసి మరల బయటికి దొంగి చూచినది. పిల్లలను బరుండబెట్టిన వెనుక ఆమె యట్లు తలుపు తీసి చూచుచునే యుండెను. వీధిలోని స్తంభపు దీపము మసకవారి, యా ఫాల్గుణ బహుళ త్రయోదశి చీకటిలో నేమియు స్పష్టముగా గనబడనీయలేదు. అయిన నేమి? కన్నులు నిరర్థకములైన యెడల చెవులున్నవి గదా? అడుగుల చప్పుడగునేమోయని యామె చెవురిక్కించి వినెను.

పది గంటల రాత్రి కావచ్చినది.

ఆతురము మారి యరాటములోనికి దిగి, యారాట మిప్పుడు భయముగా బరిణమించుచుండెను.

ఏమైనాడు తన మగడు?

ఉదయమున పది గంటలకే భారతీభాయి భర్త, గదాధర దాసుబాబు బయలుదేరి వీధిలోనికి వెళ్ళినాడు. 'ఉద్యోగా న్వేషణార్థ'మని యతడు భార్య మొగము చూచి, పెడనవ్వు నవ్వి, వెడలెను. వెళ్ళిన వాడు మరలిరాలేదు సరిగదా, యేమై నాడో కబురును లేదు.



'కవిభూషణ'
సెట్టి లక్ష్మీనరసింహము

భారతి మంచి ధైర్యవతి. పేదరికము వలని ఇబ్బందులను, చిక్కులను సహజమైన యామె శరీర బలమునుగాని, మనోదారుఢ్యమును గాని తగ్గింపజాలవాయెను. అట్టి నిబ్బరము గలదియు నేటి రాత్రి కలవరపాటు చెందసాగినది.

ఇరువురు పిల్లల ముద్దు మాటలు వినుచు దుఃఖమును మరచి నవ్వు పెదవులతో బగలెల్లను గడిపినది కాని, ఇప్పుడు గుండె బరువుతో బితుకు బితుకు మనుచుండెను. మంజరికి గౌను గుడ్డయు, మదనునికి బూరయు, ఉగాది కానుకలు కొనిపెట్టుట యెట్లన్నది కాదు; అంతకంటే హెచ్చు బితుకు. ఇంత యాలస్యము భర్త మున్నెన్నడును జేయ లేదు; పది గంటల రాత్రియైనను రాలేదేమి?

నిటూర్పు పుచ్చి, కొంచెము వడకుతో, 'పది నిమిషము లలో వారు రాని యెడల, ఏమైనను చేయవలెను' అని యామె తనలో ననుకొన్నది.

ఏమి చేయుటో మాత్రము తోచలేదు.

పోలీసువారికి తెలియజేయుట యొకటి యున్నది.

'పది నిముషములు...' అని నోటిలో గొణుగుకొనుచు, ఆమె లోనికి బోవబోయెను.

ఇంతలో, దగ్గరపడుచున్న యడుగుల చప్పుడు వినబడి నది. ఆయన కారేమోయని భారతి ప్రాణములు బిగియబట్టి, నిదానముగా వినుచు జీకటిలోనికి బార జూచెను.

దీపపు వెలుతురు లోనికిరాగానే భర్తయన్న నిశ్చయముకలిగి, యామె హృదయము నుండి దీర్ఘ

## శ్రీ సెట్టి లక్ష్మీనరసింహము గారు

# ఉత్తర రచన

నేను రు. 2,116/- చెక్కు రూపేణా పంపిస్తున్నాను. ఎక్కువ రాయలేను.

రజతోత్సవ సంపుటి సంకల్పము సిద్ధిరస్తు!

– పి.వి. రత్నం (విశాఖపట్టణం)

*(మీరు ఎక్కువ రాయలేకపోవడం అర్థం చేసుకోగలను. 'రచన' ప్రారంభమైన తొలి సంవత్సరాలలో ఒకోసారి రెండు నెలలు కలిపి ప్రత్యేక సంచికలు వేసిన రోజులలో మీరు స్వయంగా కలిసి ఆరా తీయడం ఇప్పటికీ మరచిపోలేదు. మీబోటి వారి అండదండలతోనే 'రచన' ఇన్నేళ్లుగా కొనసాగుతూ వస్తోందన్నది కాదనలేని సత్యం! – సం॥)*

అనేక నమస్కారములు.

'రచన'కి నా ఉడుతా భక్తి కానుక.

ఇట్లు,

శాయిగారి వీరాభిమాని

– ఇ. సూర్య (సేలం)

*(ఎన్నో ఏళ్లుగా మీ మాటలు ఫోన్‌లో... ప్రతీసారీ మీ అభిమానం పావుగంటకు తక్కువ కాకుండా కట్టలు తెంచుకుంటూంటుంది. చాలా ఇబ్బందికరంగా కూడా ఉంటుంది. అయినా నిజాయితీ నిండిన మీ మాటలకు అడ్డుకట్ట వేయలేని అశక్తుణ్ణి. మీరు మా మీదికి తోలిన 55 ఉడుతల కిచకిచలు... మీరూ, మీవారు ఇలంగోవన్‌గారూ చూపించే అభిమానానికి ఆనందించడం తప్ప మరోటి చేయడం నా వల్ల కాదు. – సం॥)*

'రచన' మాసపత్రిక... ఇంటింటి పత్రిక... విలువైన పత్రిక... విలువలున్న పత్రిక. నూటికి నూరుపాళ్లు నిజం. అందుకే ఎన్నో మంచి, మనసుకు హత్తుకునే కథలు ప్రచురితమవుతూ అభిమాన పాఠకులను అలరిస్తుంటాయనటంలో ఎంతమాత్రం సందేహం లేదు. ఇదే ఒరవడిని కొనసాగించాలని కోరుకుంటున్నాము.

– కిడాంబి రఘుపతి (సికింద్రాబాదు)

*(తొలినాటి నుండీ 'రచన' పాఠకాభిమానులైన మీబోటివారి అండదండలతో పాతికేళ్లు గడిచేయి. సంతోషం! అన్నట్లు మే, 1995 'రచన'లో ప్రచురితమైన 'కళాకారుడు' రచయిత మీరే కదూ? – సం॥)*

మీ పుస్తకము 'రచన'ను గత ఏడేండ్లుగా చదువుతున్నాను. అన్నింటిని కట్టి జాగ్రత్తగా ఇంట్లో ఉంచాము. కొన్ని నెలలు ఎక్కడా పుస్తకాలు దొరకలేదు. మా స్నేహితురాలికి డబ్బు ఇచ్చి దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టాపు అతను తప్పని సరిగా తెప్పిస్తాడు తీసుకుని రమ్మన్నాను. ఆమె 'ఇదే ఎందుకు?... ఇంకా చాలా పత్రికలు ఉన్నాయిగా' అంది. నేను వెంటనే ఒక వారపత్రికను, 'రచన' సంచికను చేతిలో పెట్టి 'రెంటినీ చదివి అభిప్రాయం చెప్పు' అన్నాను. చదివాక తను ఒక్కటే అంది – 'ఏ విధమైన అసభ్యం లేకుండా చక్కగా, హుందాగా ఉన్న పత్రిక 'రచన'నే... ఇప్పుడర్థం అయ్యింది' అన్నది. ఇంత చక్కని పత్రికను నేను పోస్ట్ ద్వారా తెప్పించుకోలేక పోతున్నాను. ఏ పుస్తకం కూడా కొన్నిసార్లు ఇంటికి రాదు. మధ్యలో మాయమవుతుంది. అందుకనే నేను ప్రతి నెలా కొనుక్కుంటున్నాను.

ఇప్పుడు 1,116 మనియార్డర్ మీకు పంపుతున్నాను. దానిని మీరు రజతోత్సవ సంచికకు నా ఉడుతాభక్తి సమర్పణగా స్వీకరించండి.

– మంత్రవాది భవాని (హైదరాబాదు)

*(మీ ఉత్తరంలో ఉపయోగించిన 'పూజ్యులు, ప్రణామములు, కృతజ్ఞతలు, విధేయురాలు' లాంటి మాటలు చాలా ఇబ్బందిని కలుగజేసాయి. తరచూ ఇలాంటి విశేషణాలతో ఉత్తరాలు అందుకున్నప్పుడు చాలా అసౌకర్యంగా అనిపిస్తూంటుంది. గౌరవం, అభిమానం మనసు పొరల్లో దాగి ఉంటే చాలుకదా! ఇలా అంటున్నందుకు అన్యథా (ఇక్కడ 'క్షమించండి' అన్న పదప్రయోగం సంప్రదాయమే అయినా ...) భావించకండి. 'రచన'ను 'పుస్తకము' అనడంకన్న మరే విశేషణమూ మిన్న కాదు. మీరు చూపిస్తున్న అభిమానానికి ఆనందం! – సం॥)*


రచయితను బట్టి కాక రచనను గౌరవించే ఏకైక పత్రిక 'రచన' అనడంలో అతిశయోక్తి లేదు.

మీరు తలపెట్టిన *'విహంగ వీక్షణ సంపుటి'* విజయవంతం కావాలని మనసారా కోరుకుంటూ రు. 2,116లు చిరు కానుకగా పంపుతున్నాను. స్వీకరించగలరు. మీ సాహితీ సేవ చిరకాలం కొనసాగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

– బోడపాటి రమేష్ (విజయవాడ)

*(తొలినుంచీ ఆ నిబద్ధతతోనే ఉన్నాము. రచనను గౌరవిస్తే ఆ రచన చేసిన వారిని గౌరవించినట్లేగదా! 'చిర' సంగతేమో కానీ 'చిరు'కాలం మాత్రం కొనసాగగలదు. – సం॥)*

'రచన' పత్రిక రజతోత్సవం జరుపుకుంటోందని తెలిసి చాలా సంతోషించాను. ప్రతి సంచిక ప్రత్యేకంగానే ఉంటుంది. యిన్ని సంవత్సరాలూ స్టాండర్డ్ బాగా మెయిన్‌టైన్ చేస్తూ, కొత్త కొత్తగా శీర్షికలు చేరుస్తూ చాలా బాగా


తేదినాడు: 11-02-2017

ఎడిటర్ గారికి
నమస్సులు.

రచనకి రజతోత్సవ శుభాకాంక్షలు!

రచనకి ప్రారంభ సంచిక నుండి రచన పాఠకుడిని. [illegible] బహుమతి పొందిన వాడిని! రచనలో నా కవితలు, కథలు వచ్చిన రచన రచయితని!

'విహంగ వీక్షణ సంపుటి' కోసం ఉడతా భక్తితో తే.06-02-2017 న శ్రీ తల్లప శాయిగారి పేర రూ. 1120/- లు M.O. చేసాను. అభినందనలతో

ఇట్లు
మాధవరపు కృష్ణ.

- 8985492283

(తొలినాటి 'రచన' పాఠకులలో మీరొకరని ప్రత్యేకించి పరిచయం చేసుకోనక్కరలేదు. అప్పటికీ ఇప్పటికీ మీరు రాసే పద్ధతిలో మార్పేమీ లేదు. తీరుబడిగా, ఓపిగ్గా పెన్సిల్‌తో గీతలు కొట్టి మరీ, అక్షరాలు కుదురుగా రాసే మీ అలవాటు సుపరిచితం! నేను రాయడం మొదలుపెడితే పంక్తి ఎడమ నుంచి కుడికి ఎగబాకుతుంది, పైనేదో తాయిలం ఉన్నట్టు. 1993, మే సంచికలో ప్రచురితమైన మీ చిన్ని కథ *'నాగమణి'* బాగా గుర్తున్నది. మీలాగానే చాలా... చాలామంది 'రచన *రచయితని*' అని తరచూ అంటుంటారు. ఇందరు రచయితలు 'రచన' ద్వారా *అరంగేంట్రం* చేసి, 'రచనను స్వంతం చేసుకోవడం అన్నది గొప్ప ఆనందాన్నిచ్చే విషయం అనడంలో అతిశయోక్తి ఏ మాత్రం లేదు! 'రచన' చేసుకున్న అదృష్టం అది! – సం॥)

రూపొందిస్తున్నారు. అప్పుడప్పుడు నా బొమ్మలు ప్రచురించి నాకు మంచి ఆపర్చునిటీ కల్గించారు. చాలా చాలా థాంక్స్.

మీ రజతోత్సవ సంచిక తీసుకురావడంలో ఉడతాభక్తిగా నా యీ చిరుకానుకను స్వీకరించవలసిందిగా కోరుతున్నాను (చెక్ నెం.139980, తేది.13.10.16, ఆంధ్రా బ్యాంక్, రూ. 2,500/–).

యింకా యింకా మీరు ఎనలేని కృషితో ప్రచురిస్తున్న 'రచన' గొప్ప మార్పులను తీసుకువస్తూ చదువరులకు ఆనందం చేకూర్చడానికి, మీకు దేముడు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరుకుంటున్నాను.

– ఎస్. *శంకర నారాయణ (చెన్నయ్)*

*(మీబోటి పెద్దల ఆశీర్వాదాలు వినమ్రంగా సీకరిస్తున్నాము. మీ చిత్రాలు ప్రచురించగలిగే అవకాశం లభించినందుకు 'రచన' కించిత్ గర్వపడుతోంది కూడానూ! చెక్ అందినట్లు వెంటనే చెప్పినా, జవాబు ఇవ్వడంలో ఆలస్యం... – సం॥)*

నేను ప్రారంభం నుండి 'రచన' మాసపత్రికకు అభిమానిని. అప్పటి నుండి అన్ని సంచికలు భద్రపరచుకొని తిరిగి తిరిగి వాటిని ఆస్వాదిస్తున్న వాడిని.

'రచన' రజతోత్సవ సంపుటి నిమిత్తము నా శక్తి మేరకు ఉడతా భక్తిగా రు.2,116/– చెక్కు రూపంలో ఇందుతో జతపరుస్తున్నాను.

– ఎన్. *శ్రీరామమూర్తి (బెంగుళూరు)*

*(మీ బోటి రచనాభిమానుల ఆదరణ వల్లనే 'రచన'ను ఇన్నేళ్లుగా నడపగలుగుతున్నాము. – సం॥)*

ఏ పత్రికకూ లేని ఆంక్షలు మన పోస్టలువారు 'రచన' పైనే రుద్దుతున్నట్లుగా అనిపిస్తుంది – అవునా?

– డి. ఎస్. *శంకర్ (వక్కలంక)*

*(కాదనుకుంటాము. ఆంక్షలు అన్ని చౌక ధరలతో పోస్టు చేయబడే పత్రికలన్నింటికీ వర్తిస్తాయి. మిగత వారికి లాగా మాకు 'మేనేజ్' చేయడం చేతకాకపోయి ఉండవచ్చు. జరుగుతున్న విషయం మేము ఎప్పటికప్పుడు చెప్తున్నాము కాబట్టి మీకు తెలుస్తోంది. మిగతా పత్రికల వారు తెలియజెప్పరుగదా! నగదు రహిత లావాదేవీల ద్వారా ముద్రిత నగదు చలామణిని తగ్గించాలనేట్లుగానే ముద్రిత పత్రికల మనుగడకు చరమగీతం పాడి, వాటిని డిజిటల్ పత్రికలుగా రూపాంతరం చెందించాలన్న వ్యూహం కూడా అయి ఉండవచ్చు కదా!... ఎవరి కెరుక? – సం॥)*

✪

# మీ ఫోన్ నెంబరు ?... దయచేసి తెలియజేయండి!

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' భారీగా తయారౌతున్న కారణంగా దాన్ని కొరియర్/ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ ద్వారా మాత్రమే పంపడం వీలవుతుంది. అందుకు మీ చిరునామాతో పాటుగా ఫోన్ నెంబరు కూడా తప్పనిసరి.

ఈ సంపుటి ప్రచురణలో భాగస్వాములైన వారి వివరాలను మరోసారి పరిశీలించిన మీదట ఈ క్రింది కొద్దిమంది ఫోన్ నెంబర్లు దొరకలేదు. దయచేసి ఇ-మెయిల్/ఫోన్/ఉత్తరం ద్వారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము. – సంపాదకుడు


- ఎన్. రామకల్యాణ్ (తిరుచిరాపల్లి)
- వి. సీతారామమ్ (పూణే)
- సి.వి.ఎస్. రామకృష్ణ (హైదరాబాదు)
- జి. లక్ష్మీ అరుణ (మణిపాల్)
- కె.వి. సూర్యనారాయణ (సికిందరాబాదు)
- ఎన్. సుధారాణి (హైదరాబాదు)
- కె. ఎస్.ఎస్.వి. సుబ్బారావు (బెంగుళూరు)
- వై. రమేష్‌బాబు (భట్టిప్రోలు)
- కె.ఎ. రాజు (హైదరాబాదు)
- ఇ. సూర్య (సేలం)
- ఎం.వి.కె. శర్మ (హైదరాబాదు)
- ఎన్. శ్రీరామమూర్తి (విశాఖపట్టణము)
- కె.యస్. కామేశ్వరరావు (కాకినాడ)
- కె. రామకృష్ణ (హైదరాబాదు)
- బి. విజయలక్ష్మి (ముంబయ్)
- పి. మధుసూధన్ (నెల్లూరు)
- కె.ఆర్. రావు (విశాఖపట్టణము)
- పి. రుక్మిణి (సిర్‌పూర్ కాగజ్ నగర్)
- జి. ముత్తుమారన్ (హైదరాబాదు)
- దేవరాజు వెంకట నరసింహారావు (హైదరాబాదు)
- మద్దాళి నిర్మల (విజయవాడ)
- తాతిరాజు జగన్ (బెర్హంపూర్)
- కె. మురళీ మోహన్ (విజయవాడ)
- ఎం. కృష్ణమోహనరావు (హైదరాబాదు)
- కె.ఎస్.ఎన్. మూర్తి (చెన్నయ్)
- పి. శ్రీధర్ గోపాల్ (పూణే)
- ఎస్. ఎస్. జగన్నాథరావు (హైదరాబాదు)
- ఎ. విజయలక్ష్మి (విజయనగరం)
- ఎస్. సుభాషిణి (హైదరాబాదు)
- విన్నకోట ఫణీంద్ర (హైదరాబాదు)
- కొండపల్లి రామారావు (ఖమ్మం)
- ఎమ్. కామేశ్వరమ్మ (విశాఖపట్టణము)
- పి. కళ్యాణి శారద (సికిందరాబాదు)
- కె.వి. ప్రసాద్ (హృషీకేష్)
- ఎన్.సి.ఎస్. సుధారమ (డొంబివిలి)
- కె.వి. రాఘవరెడ్డి (విజయవాడ)
- తెనాలి శేషగిరిరావు (పీలేరు)
- డి. ప్రభాకరరావు (హైదరాబాదు)
- ఐ.ఎస్. శాస్త్రి (న్యూ ఢిల్లీ)
- యం. వరహాలు చెట్టి (విశాఖపట్టణము)
- డి. వసుంధర (కావలి)
- కానాల నాగలక్ష్మమ్మ (విశాఖపట్టణము)
- ఎం. ఇందిర (గుర్‌గావ్)
- తోట రాజేశ్వరి (విశాఖపట్టణము)
- ఎన్. సర్వలక్ష్మి (రామచంద్రాపురం)
- నారాయణ చైతన్య (ఉచ్చిలి)
- ఆర్. గౌరి (హైదరాబాదు)
- వి. జలజ (హైదరాబాదు)
- ఆర్. పద్మావతి (బెంగుళూరు)
- వై. నాగలక్ష్మి (సికిందరాబాదు)
- డి.ఎస్.ఆర్. మూర్తి (ముంబయ్)
- కె. వెంకటరావు (సికిందరాబాదు)
- ఆర్.వి.సిహెచ్. కేశవరావు (హైదరాబాదు)
- ఎమ్. శ్రీలత (హైదరాబాదు)
- అమ్జద్ (హైదరాబాదు)
- కె.వి. పద్మావతి/కే.బా. నాగరాజు (బెంగుళూరు)
- సిహెచ్. శ్యామల (హైదరాబాదు)
- ఆర్. నాగలక్ష్మి (సికిందరాబాదు)
- తాండ్యాల రామ్‌చందర్ (చెన్నూరు)
- వై.వి. సాంబశివరావు (సికిందరాబాదు)
- ఎన్. మురళీ మోహన్ (సికిందరాబాదు)
- వై. ఉషాకిరణ్ (ఆగ్రా)
- పి.పి. సారధి (హైదరాబాదు)
- కె. ఉదయభాస్కర్ (చెన్నయ్)
- జి. శ్రీకృష్ణ (హైదరాబాదు)
- మాధవరపు కృష్ణ (కాకినాడ)
- ఆర్. శ్రీనివాస్ (బెంగుళూరు)
- వై. మైధిలీ కుమారి (హైదరాబాదు)
- ఆర్.ఎస్.ఆర్. వరలక్ష్మి (విశాఖపట్టణము)
- బి. రాధాకృష్ణ (విశాఖపట్టణము)
- సి.యస్.ఆర్. ఆంజనేయులు (హైదరాబాదు)
- సి. నారాయణ స్వామి (బెంగుళూరు)
- కె.వి.ఆర్. మూర్తి (బెంగుళూరు)
- ఎస్.ఎస్. లక్ష్మి (కోబ్రా)
- వై.వి. సత్యనారాయణ (గుంతకల్లు)



హైదరాబాదు :: 22 జూలై, 1962
బాపు మొట్టమొదటి చిత్రకళా ప్రదర్శనము
ప్రారంభిస్తున్న చలనచిత్ర కథానాయకుడు
అక్కినేని నాగేశ్వరరావు
ఆన్‌లుకర్స్
బి.వి. సత్యమూర్తి : డా॥ సి. నారాయణరెడ్డి : చంద్ర
*ఫొటో సౌజన్యం : చదువు(లావు (అను) బి.వి. సత్యమూర్తి*




స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యద్దపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020


రచన
సచిత్ర మాసపత్రిక
1992
ఉగాది ప్రత్యేక సంచిక
160 పేజీలు
రూ.10/-






ఈ సంపుటి ప్రచురణ గురించీ, రచనాభిమానులైన పాఠకులను పరోక్ష భాగస్వాములను చేయాలన్న సంకల్పం గురించీ ప్రకటించినప్పుడు ఆలోచన కేవలం 400 పేజీలలో పాతికేళ్ల 'రచన'ను అత్యంత క్లుప్తంగా గుదిగ్రుచ్చాలని. కానీ పని మొదలు పెట్టిన తర్వాతగానీ తెలిసిరాలేదు – అది ఏనుగును అగ్గిపెట్టెలో ఇమడ్చాలన్నంత అసాధ్య ప్రయత్నమని.

ఎలా, ఏమిటీ తరణోపాయం అని వ్యాకుల పడుతుండగా ఈ బృహత్ ప్రయత్నంలో పరోక్ష భాగస్వామ్యం తీసుకుంటూ రచనాభిమానులు 'ఇదిగో మేమున్నా' మంటూ అనూహ్యంగా స్పందించేరు.

ఆ కారణంగా 'అత్యంత క్లుప్తత' వల్ల అనేకానేక మంచి రచనలను ప్రక్కన పెట్టేయాల్సిన పరిస్థితి నుంచి ఆనందోత్సాహాలతో బయట పడడం జరిగింది. అప్పటిదాకా చేసిన పనిని ప్రక్కన పెట్టి *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'*ని సమగ్రంగా, సవివరంగా తయారించడానికి సరికొత్త ప్రణాళికను రచించడం జరిగింది. అలా ముందుకు సాగిపోతున్న కారణంగా విడుదలలో జాప్యం అనివార్యమైనా నిండుమనసుతో, 'ఏం పర్లేదు... మీ తృప్తి మేరకు తయారు చేయడానికి కావలసినంత సమయం తీసుకోండి... మీ నుంచి వచ్చే ఫలితం మీద మాకు ఎంతో నమ్మకముంది' అన్న చందాన చెప్పిన రచనాభిమానులకు వందనాలు! అందరి నమ్మకాన్నీ నిలబెట్టే విధంగా *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'*ని సమగ్రంగా తయారుచేసే పనిలో తలమునకలైఉన్నామని మనవి!

*'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'* నాలుగు భాగాలుగా, దాదాపు 1200 పైచిలుకు పేజీలతో, 1/4 డెమి సైజులో, మంచి కాగితం మీద, వెలువరించడానికి సమాయత్తమవడం జరిగింది. బరువు దాదాపు **5** కేజీలు!

ఈ *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'*ని ప్రచురణలో భాగస్వామ్యం పొందిన వారికి మాత్రమే పరిమితం చెయ్యాలని కూడా అనుకుంటున్న విషయం సర్వవిదితం! ఇప్పటికీ రోజూ అభ్యర్థనలు అందుతూనే ఉన్నాయి. ప్రతీ పనికీ ఒక ముగింపు ఉంటుంది గదా! అందుకే ఈ పథకం శ్రీ హేవిళంబి ఉగాది నాటికి పూర్తయినట్లు గమనించగలరు.

అయినా ఇక మీదట *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'* కావాలనుకునేవారికి చిన్న వెసులుబాటు...

ప్రచురణలో భాగస్వామ్యం స్వీకరించిన వారి సంఖ్య నూటికి 8 అయినా, 98 అయినా సౌలభ్యం కోసం 100 కాపీలు ముద్రించడం జరుగుతుంది. ఆ కారణంగా ముద్రించే చివరి 100 కాపీలలో మరో 92గానీ 2గానీ కాపీల లభ్యత ఉంటుంది.

**ఈ ప్రతులకు కనీస మద్దతు ధర రు. 3,500/-** (కొరియర్ ఖర్చులతో కలిపి)**గా నిర్ణయించడం జరిగింది.**

**ఈ ప్రతులకు విదేశీ రచనాభిమానులకు కనీస మద్దతు ధర రు. 9,500/-** (కొరియర్ ఖర్చులతో కలిపి).

ఇంతకు ముందే భాగస్వాములైన విదేశీ చందాదారులు తామున్న చోటనే ఈ సంపుటి అందుకోవాలనుకుంటే వెంటనే సంప్రదించగలరు. లేదంటే ఇదివరలో తెలియబర్చిన వారి ఇండియా చిరునామాకు పంపగలము.

ఈమేరకు *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'*ని స్వంతం చేసుకోదల్చుకున్న వారు ముందుగా ఫోన్‌లో సంప్రదించి, ప్రతుల లభ్యత నిర్ధారించుకొని మాత్రమే సొమ్ము పంపగలరు.

విదేశీ చందాదారులు సొమ్మును కేవలం ఇక్కడి బ్యాంకు చెక్కు ద్వారానే పంపవలసి ఉంటుంది.

పూర్తి చిరునామా, ఫోన్ నెం., ఇ-మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలి.

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' విడుదల తేదీ ప్రకటన కొరకు వేచి చూడగలరు.